www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 28 నవంబర్ 2025

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



లేబర్ కోడ్ నోటీసు దహనం చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి - అంబాజీపేట

కేంద్ర ప్రభుత్వం కార్మికుల మెడకు ఉరితాడుగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని శ్రామిక మహిళలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంబాజీపేట మండలంలో గురువారం లేబర్ కోడ్ నోటీసు దహనం చేశారు. కార్యక్రమంలో ఎపి మిడ్డేమీల్ పథక నిర్వాహకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వరలక్ష్మి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.భాస్కరరావు, స్కూల్ శానిటేషన్ వర్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కుసుమ, నేతల జ్యోతి, కాండ్రేగుల విజయ కుమారి, కాశి వెంకటలక్ష్మి, నంద సునీత, యు.సాయి, కె.గంగారత్నం, ఎస్.భారతి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో ఇప్పటికే వరి కోతలు నిర్వహించి ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పౌరసరఫరాల అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ 26 జిల్లాల కలెక్టర్లతో నిర్వహించారు. ధాన్యం సేకరణ గోనెసంచులు, టార్పాలిన్ల సరఫరా, రియల్ టైం గవర్నెన్స్ డాష్ బోర్డు మెంట్లు అప్గ్రేడింగ్ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల మరమ్మతులు నిర్వహణ అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు తాము ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని త్వరి తగతిన విక్రయించుకోవాలని, తుపాను నుంచి బయట పడాలన్నారు. గోనె సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధరలు పొందాలని సూచించారు. ఆసుపత్రి వైద్య సేవలు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు, దేవాలయాల్లో దర్శనాలు, అన్న క్యాంటీన్ల నిర్వహణ తదితర అంశాలలో లబ్ధిదారుల సంతృప్తి స్థాయిలను మరింత మెరుగుపరిచి జిల్లాను ముందంజలో నిలపాలని సూచించారు. ప్రభుత్వం ఆదేశించిన డాష్‌బోర్డు మెంట్లు అప్డేట్ చేస్తూ ఆశించిన పురోగతిని సాధించాలన్నారు. అర్జీలను సంతృప్తికర స్థాయిలో పరిష్కరిస్తూ నూటికి నూరు శాతం పరిష్కార మార్గాలు చూపుతూ అర్జీలు పునరావృతం కాకుండా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు.

రైతులు ప్రజా నీకం అత్యధికంగా వినియోగించే, ప్రభుత్వం సేకరించే ధాన్యం రకాలకు అనుగుణంగా వరి వంగడాలను సాగు చేస్తూ వ్యవసాయ రంగాన్ని లాభ సాటిగా మార్చుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల పట్ల ఆశించిన పురోగతిని సాధించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయ భాస్కర్, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల శాఖ పి.శ్రీనివాస్, డి ఎల్‌డిఒ రాజేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధి కారత అధికారిని పి.జ్యోతిలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

1200 ఓటర్లు దాటిన చోట కొత్తగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఆదే శాల ప్రకారం 1200 ఓటర్లు దాటిన చోట కొత్తగా 108 పోలింగ్ కేంద్రాలు ప్రతి పాదించినట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. గురు వారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి వివేక్ యాదవ్ అమరావతి నుంచి 26 జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన ఓటర్ల జాబితా మ్యాపింగ్‌పై ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు, సూపర్‌వైజర్లకు జిల్లా స్థాయిలో శిక్షణ, నియోజకవర్గ స్థాయిలో బూత్ లెవెల్ అధికారులకు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాలు తదితర అంశాలపై జిల్లాల వారీగా పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. ఎపిక్ కార్డులు పంపిణీ ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ 42 శాతం పూర్తయిందన్నారు తెలిపారు. రాజోలు అసెంబ్లీ నియోజకవర్గం మ్యాపింగ్ కొంత వెనుకంజ ఉందని ఆయన తెలిపారు. బిఎల్‌ఒల ఐడి కార్డులు ఎప్పటికప్పుడు పంపిణీ చేస్తున్న ట్లు వెల్లడించారు. ఓటర్ల నమోదుకు సంబంధించిన 6, 7, 8 దరఖాస్తులు పెండింగ్ లేవన్నారు. సహాయ ఎలక్టోరల్ అధికారులు నియామకం పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ సూపరింటెండెంట్ నాగ లక్ష్మమ్మ, ఉప తహశీల్దార్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



రాజోలు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సిపిఎం బృందం

100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి

- గైనకాలజిస్ట్‌ను నియమించాలి
- రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి- రాజోలు

రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి మౌలిక సౌకర్యాలు కల్పించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఎం బృందం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం పరిశీలించింది. ఈ సందర్భంగా కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తికాలం గైనకాలజిస్ట్‌ను, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్,పిల్లల డాక్టర్లను తక్షణమే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ల కొరతతో మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారన్నారు. తాత్కాలికంగా గైనిక్ డాక్టర్‌ను డిప్యూటేషన్ చేసి నప్పటికీ పూర్తికాలం నియమించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. డయాలసిస్ సెంటర్‌ను అభివృద్ధి చేసి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా విభజన అనంతరం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఏర్పడిందన్నారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయడం లేదన్నారు. ఏ ఆసుపత్రి చూసినా చిన్నపాటి ఆపరేషన్లు, వైద్య పరీక్షలు నిర్వహించాలంటే కాకినాడ, రాజమండ్రి రిఫర్ చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో సుదీర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేసుకోవడానికి పేదలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మెడికల్ కళాశాల ప్రయివే టీకరణ చేస్తున్న నేపథ్యంలో మన జిల్లా కేంద్రంలో నిర్మితమైనటువంటి మెడికల్ కళాశాలను కూడా పిపిపి పద్ధతిలో ప్రయివేటీకరణ చేయడం అన్యాయమని అన్నారు. తక్షణం రద్దుచేసి ప్రభుత్వ కళాశాలను ప్రభుత్వ రంగంలోనే నడపాలని ఆయన డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలకు వైద్యాధికారులు అందు బాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఈ పద్ధతి మార్చుకోవాలన్నా. రాజోలు ఆసుపత్రి లో ఉన్న డయాలసిస్ పడకలను పెంచాలన్నారు. వైద్యులు అందు బాటులో ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, నాయకులు సిహెచ్.సూర్యప్రకాష్, కె.గోపాలం, బుంగ సత్యనారాయణ, బి.వెంకటేశ్వరరావు, పుల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కృషి చేయాలి

- ఎంఎల్ఎ సుబ్బరాజు, ఎంపీ హరీష్
- ఎంఎంసి ఛైర్‌పర్సన్‌గా ఓగూరి భాగ్యశ్రీ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మార్కెట్ కమిటీలు రైతులకు అండగా ఉండి, రైతు సంక్షేమానికి కృషి చేయాలని అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధుర్, ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పిలుపునిచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో గురువారం ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎ.సత్యనారాయణ అధ్యక్షతన నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. కార్యక్రమంలో ఎంపీ హరీష్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని అన్నారు. నూతన పాలక వర్గం రైతులకు అండగా ఉండి, యార్డు ద్వారా వారికి అవసరమైనా సహకారం అందించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

నూతన మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారం

అనంతరం గౌరవ ఛైర్మన్‌గా స్థానిక ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, ఛైర్‌పర్సన్‌గా ఓగూరి భాగ్య శ్రీ, వైస్‌ఛైర్మన్‌గా గోలకోటి వెంకట రెడ్డి, సభ్యులుగా కొప్పిశెట్టి దుర్గా గణేశ్వరరావు, పోతాబత్తుల కుమారి, విపూరి వెంకట నాగ రాజు వర్మ, ఉద్దిశ సత్యనారాయణ, కల్లా సత్య తులసి గాయత్రి, కోలా బ్రహ్మానందం, గాలిపల్లి గంగాభవాని, గోకవరపు శ్రీ శేష సాయి నాగ వెంకట రామ సవితాంబికా, బండారు గౌరీ దేవి, పెచ్చేట్టి శ్రీ లక్ష్మి, మట్టా బాల సూర్య సుబ్రహ్మనేశ్వర రావు,కంప సత్తి చిన్న, అకెళ్ళ వెంకట శ్రీనివాస నాగేశ్వరావు రావు లు డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి



ముమ్మిడివరం మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎంపీ, ఎంఎల్ఎ

పేరాబత్తుల రాజశేఖర్, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, చెల్లి అశోక్, గుత్తుల సాయి, గోదాసి పుండరీష్, గేదెల రఘునాథ బాబు, నడింపల్లి సుబ్బరాజు పాటు నాలుగు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భీమనపల్లిలో రైతన్నా మీ కోసం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

భీమనపల్లిలో గురువారం మండల వ్యవసాయ అధికారి జి.కుమార్‌బాబు అధ్యక్షతన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వ్యవసాయ శాస్త్రవేత్త నందకిషోర్ ఎడిఎ డి.రాజశేఖర్ పాల్గొని సాగులో తీసుకోవలసిన సస్యరక్షణ పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎస్.శ్రీలక్ష్మి, రైతుల పాల్గొన్నారు.



పాల్గొన్న అధికారులు, రైతులు



పాల్గొన్న నాయకులు, అధికారులు

పాఠశాలలో వంట గదులు ప్రారంభం

ప్రజాశక్తి - రామచంద్రపురం


తామరపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం మనబడి - మన భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఇటీవల నిర్మించిన వంట గదులను గ్రామ సర్పంచ్ తోకల మంగా శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పాఠశా లలో మౌలిక వసతులు కల్పించడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించవచ్చున్నారు. కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ బోడపాటి మంగాదేవి, తహ శీల్దార్ శ్రీరాం పసాద్, ఎంఇఒ నాగరాజు ఆంజ నేయులు, కూటమి నాయకులు మేడిశెట్టి నాగేశ్వరరావు గన్ని శ్రీనివాసు, ముసలి వెంకటరమణ, మేడిశెట్టి శ్రీను, నీటి సంఘం సభ్యులు మేడిశెట్టి సుబ్బారావు, అల్లూరి శ్రీను వాసు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజాదర్బార్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ప్రజా దర్బార్‌ను శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ బికెఎస్ ఎస్.వెంకట్ రామన్ తెలిపారు. ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

కార్టూ'నిజం'



ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



ముమ్మిడివరంలో విజేతలకు బహుమతుల అందజేత

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్లరాజ్యాంగ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను ప్రముఖులు వివరించారు.

ముమ్మిడివరం: ప్రతి విద్యార్థీ రాజ్యాంగంపై అవగహన కలిగి ఉండటం ఎంతో అవశ్యకం అని అడ్వకేట్ పెనుమాల సుధీర్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డాక్టర్ మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు రాజ్యాంగంపై ఇటీవల పోటీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో విజేతలకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు డిక్షనరీ, పెన్నులు మరియు ప్రశంస పత్రాలను సుధీర్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాలను మార్చే శక్తి కేవలం విద్యకు మాత్రమే ఉందని, విద్యార్థులు చదువుతో పాటు ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రాతిపదికన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగంపై అవగహన కలిగి ఉండాలన్నారు. దీవెన వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంస్థ విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ అనే వాటి పై అవగహన కలిగించేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జె.సురేంద్ర కుమార్ సెకండ్ ఎంపిసి(ప్రథమ), కె.హర్ష సెకండ్ హెచ్ఇసి (ద్వితీయ), కె.సత్య నిహాల్ సెకండ్ బైపిపి(తృతీయ) లతో పాటు పాల్గొన్న వారికి ప్రశంసపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు, అధ్యాపకులు భాను ప్రకాష్, దుర్గా ప్రసాద్, చందు, రామరాజు, దీవెన ఫౌండేషన్ సభ్యులు శరత్, ప్రసాద్, కవి తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: వన్నెచింతలపూడి (సమనస) జెడ్‌పి ఉన్నత పాఠశాలలో గురువారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా సమనస సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్, వన్నె చింతలపూడి సర్పంచ్ నక్కా రాజారత్న నాగా వాణి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠికలను విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఇటీవల మధ్యప్రదేశ్ భూపాల్ లో రాష్ట్రీయ బాలల వైజ్ఞానికలో ప్రదర్శనలో విజయం సాధించిన ఉండ్రాజవరపు భవ్యశ్రీ జ్యోత్న్న, సోరపల్లి శివవర్ధనలను, ఈ ప్రాజెక్టుకు గైడ్ చేసిన పాఠశాల హెచ్ఎం గుబ్బల నాగ సత్యనారాయణను శ్యామ్ కుమార్ సన్మానించారు. కార్యక్రమంలో సమనస ఉప సర్పంచ్ మామిళ్ళపల్లి దొరబాబు, విద్య కమిటీ ఛైర్మన్ ముత్యాల బాబు, పరమట భీమమహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం: శ్రీ చైతన్య టెక్నోస్కూల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి రీజనల్ ఇన్‌ఛార్జి నరేష్, ప్రిన్సిప ల్ జగదీష్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ అభివృద్ధికి ఎంతో సహరిం చిందన్నారు. ప్రాథమిక హక్కులను పౌరులు విధులను ఈ రాజ్యాంగంలో పొందు పరిచారని తెలిపారు విద్యార్థులచే భారత రాజ్యాంగ ప్రవేశికను చదివించారు .ప్రైమరీ విభాగంలో సోషల్ వీక్ డే త్రీ ఇండియన్ కాన్స్టిట్యూట్యూషన్ డ్రైవ్ లో భాగంగా స్కూల్ నుంచి స్థానిక సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌ఛార్జి జి.కుమారి, అకాడమిక్ డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి వైఎస్ఎన్.మూర్తి, ప్రి ప్రైమరీ ఇన్‌ఛార్జి రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



రావులపాలెంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల మానవహారం



వన్నెచింతలపూడిలో హెచ్ఎం, విద్యార్థినులకు సన్మానం

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందాం: జెవివి

ప్రజాశక్తి - రాజోలు

భారత రాజ్యాంగం స్ఫూర్తిని కాపాడుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పివివి.వరప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గురువారం మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం వివేకానంద ఉన్నత పాఠశాల విద్యార్థులు, కరెస్పాండంట్ పివివి.వర పసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధికి భారత రాజ్యాంగం ప్రాతిపదిక అని కొనియాడారు. కె.గీతిక మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛ, సమానత్వం పొందేందుకు రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తి కారణమన్నారు. సోషల్ ఉపాధ్యాయుడు అనిష్ జార్జ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తిగా అనుగుణంగా ప్రజాస్వామ్యం, సామ్యవాదం, సౌభ్రాతృత్వం, లౌకికవాదం రక్షించేందుకు, సమానత్వం సాధించేందుకు, ఆర్థిక అసమానతలు లేని, కులమత భావనలేని బసమాజ నిర్మాణానికి పాలకులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మలికిపురం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీలలో నిర్వహించారు.



మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలో విజేతలతో వరప్రసాద్

రాజోలు ఎంఎల్ఎ.దేవ వర ప్రసాద్ చేతుల మీదుగా ప్రథమ, తతీయ,కన్సులేషన్ బహుమతులు పొందిన కె. గీతిక, బి.దేవిశ్రీ, ఎం.హర్ష, జి.వర లక్ష్మీలను, సర్టిఫికెట్లు పొందిన మిగిలిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండంట్ పివివి.వరప్రసాద్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




నిత్యావసరాలు అందజేస్తున్న మండల యుటిఎఫ్ శాఖ

బాధిత కుటుంబానికి యుటిఎఫ్ చేయూత

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం దళిత చిన పేటలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం వల్ల పమ్మి శాంతకుమారి తాటాకిల్లు దగ్ధమయ్యింది. దీంతో వారు నిరాశ్రయులయ్యారు. గురువారం మండల యుటిఎఫ్ శాఖ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతి బసు ఆధ్వర్యంలో యుటిఎఫ్ లక్ష్యాలలో ఒకటైన సామాజిక స్పృహలో భాగంగా చేయూత అందించింది. బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు, కూరగాయలు, వంటసామగ్రి, దుప్పట్లు మొదలగునవి రూ.2500 విలువచేసే సామగ్రిని మండల శాఖ పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డబ్ల్యూఎస్ డైరెక్టర్ ఎస్ వివిఎన్ఎస్.ప్రసాద్, అధ్యక్షులు టి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి సిహెచ్.సుధాకర్ బాబు, కోశాధికారి కడలి ప్రసాద్, ఆఫీస్ బ్యారర్లు కందుల గోవిందరావు, చిప్పాడ సత్య నారాయణ, సబ్బెళ్ళ సత్యనారాయణరెడ్డి, కొండేపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ధనుంజయరావుకు చెక్కు అందజేస్తున్న రమణారావు

బాధితునికి రమణారావు రూ.10 వేల సాయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

చల్లపల్లి పంచాయతీ యెరుబండిచెరువుకు చెందిన మాజీ ఎంపిటిసి సభ్యుడు బీర ధనుంజయరావు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ధనుంజయరావును గురువారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్‌సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. బాధితుని వైద్యం నిమిత్తం రూ.10వేల చెక్కును రమణారావు అందజేశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రమణారావుకు ధనంజయరావు, ఆయన కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, నాయకులు బీర రమేష్,పరమట పండు, కాట్రు మధు, సాధనాల శ్రీను,నక్కా సంపత్ కుమార్, నేరేడుమిల్లి శ్రీను, గంటా లక్ష్మీ ప్రసాద్ పాల్గొన్నారు.

మత్స్యసంపద కోసం పడవ పోటీలు

ప్రజాశక్తి - కాట్రేనికోన

బలుసుతిప్ప గ్రామంలో గురువారం మత్స్య సంపద కోసం మత్స్యకారులు పడవ పోటీలను నిర్వహించారు. జీవన పోరాటంలో భాగంగా, మత్స్యసంపదను అందిపుచ్చుకునేందుకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ సాంప్రదాయ పోటీలను గ్రామ పెద్దలు తారాజువ్వ వెలిగించి ప్రారంభించారు. గోదావరిలో చేపలు అధికంగా దొరికే ప్రాంతానికి ముందుగా చేరి లంగరు వేయగలగిన బృందానికి, ఆ చోటులో సంవత్సర కాలం పాటు చేపల వేట సాగించే హక్కు లభించడం ఈ పోటీల ప్రత్యేకత. బలుసుతిప్ప నుంచి ఎదురులంక, యానాం, కోటిపల్లి, దంగేరు, పల్లంకూరు, మురమళ్ళ వరకు కొనసాగిన ఈ పోటీల్లో తొంబై పడవలు పాల్గొన్నాయి. పురాతన కాలంలో నాటు పడవలతో నిర్వహిం చబడిన ఈ పోటీలు, ఇటీవల కాలంలో ఇంజన్ మరపడవలతో జరుగుతున్నాయి. దీంతో గతంలో కండబలం ఉన్నవారికి దక్కిన అవకాశాలు ఇప్పుడు ఆర్థిక బలం ఉన్న వారికి మాత్రమే లభిస్తున్నా యంటూ స్థానికులు చెబుతున్నారు. ఈ పోటీల సమయంలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా స్థానిక పోలీసులు గ్రామంలో పహారా నిర్వహించారు. గోదావరిలో మత్స్యసంపద కోసం జరిగే ఈ పోటీలు ప్రాంతీయ మత్స్యకారుల జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.



బలుసుతిప్ప వద్ద గోదావరిలో నిర్వహిస్తున్న పడవ పోటీలు

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

కూటమి ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తోందని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. మండల పరిధిలోని సందిపూడిలో నూతన సచివాలయాన్ని గురువారం ఆయన స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతన కళ్యాణ మండప నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అలాగే గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి నిధులు రూ.43.60 లక్షలు వ్యయం వెచ్చించి నూతన సచివాలయ భవనం నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలు వివరించారు. పంచాయతీ ప్రజలు, రైతులు సచివాలయం సేవలను వినియోగించు కోవాలని అన్నారు. సచివాలయ అధికారులు ప్రజలకు నిత్యం అందు బాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

రైతుల కష్టం దళారుల పాలు

- ప్రభుత్వ సిఎంఆర్ ధర రూ.1776
- దళారులు కొనుగోలు చేసేది రూ.1450 నుంచి రూ.1500

ప్రజాశక్తి - రామచంద్రపురం

రైతన్నలు ముఖ్యంగా కౌలు రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం అయిన కాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం తొలకరి ధాన్యం మద్దతు ధర క్వింటాలకు రూ 1776 నిర్ణయించింది. అయితే బయట దళారులు కేవలం రూ.1450 నుంచి రూ 1500 మాత్రమే చెల్లిస్తున్నారు. రైతులు కౌలు రైతులు వద్ద నుంచి వచ్చే మగతా ధాన్యాన్ని ప్రభుత్వం సిఎంఆర్ కు రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్మకాలు సాగిస్తున్నారు. దీంతో వారికి రూ.1776తో పాటుగా హమాలీ చార్జీలు రూ.25, రవాణా చార్జీలు కలిపి రూ.1825 వరకు రైతుల అకౌంట్లోకి జమవుతున్నాయి. ఇక కౌలు రైతులకు పాస్ బుక్కులు లేకపోవడం, అధిక శాతం మంది కౌలు రైతులకు బ్యాంకు అకౌంట్స్ లేకపోవడంతో వారంతా దళారులకు అమ్మకాలు కొనసాగిస్తున్నారు. దీంతో దళారులు రూ.1450 నుంచి రూ.1500 మధ్య ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. దీంతో కౌలు రైతులు సుమారు రూ.270 నుంచి రూ.300 వరకు నష్టపోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రైతు సేవా కేంద్రాల నుంచి కొనుగోలు చేసేందుకు రైతులు అంతగా ఆసక్తి చూపడం లేదు. దీనికి కారణం ప్రభుత్వ రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం సేకరించేందుకు సిబ్బంది, కొలతలు వేసి తూకం చూసేందుకు సిబ్బంది లేకపోవడంతో వీరంతా దళారులపైనే ఆధారపడతారు. దళాలను సేకరించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది, దాన్నే సిఎంఆర్‌గా అమ్మకాలు చూపటం పరిపాటిగా సాగుతుంది. ఇక రైతులు మంద తుఫాను ప్రభావంతో అధిక శాతం నష్టం అంటే సుమారు 70 శాతం నష్టపోయినట్లు అంచనా వేశారు. ఒకవేళ ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లిస్తే అమ్మకాలు తక్కువ చూపించాలనే ఉద్దేశంతో రైతులు సీఎంఆర్ ద్వారా విక్రయించే ధాన్యాన్ని కేవలం ఎకరాకు 15 నుంచి 16 బస్తాలు చూపించి మిగిలిన ధాన్యాన్ని దళారులకు విక్రయిస్తున్నారు. దీంతోపటుగా కౌలు రైతులు సైతం దళారులకు దాన్యం



ధాన్యం కొనుగోలు చేస్తున్న దళారులు

విక్రయాలు కొనసాగించడంతో, ధాన్యం వ్యాపారస్తుల కు అధిక లాభాలు వస్తున్నాయి. వారు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయల గా కొనసాగుతుంది. ప్రతి పంటకు దళారు వ్యవస్థను తగ్గించేందుకు ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కౌలు రైతులు, ముందుగా దళారుల వద్ద నుండి పెట్టుబడులు తీసుకోవడంతో తిరిగి ధాన్యాన్ని అయిన కాడికి వారికే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బస్తాకు రూ.200 నుంచి రూ.300 నష్టం వచ్చినప్పటికీ చివరికి దళారులకే అమ్మాల్సిన పరిస్థితిలు జిల్లా అంత నెలకొని ఉన్నాయి.

చిరిగిన సంచులతోనే ధాన్యం కొనుగోలు

ధాన్యం అమ్మకాలు సాగిస్తున్న రైతులు దళారులు ధాన్యం మిల్లుల నుండి తీసుకు వస్తున్న చిరిగిన సంచులను ఉపయోగిస్తున్నారు. దీంతో చిరిగిన సంచుల వల్ల ధాన్యం కారిపోయి రైతులకు మరింత నష్టం వాటిల్లుతుంది. సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లులకు ఏ విధమైన సంచులు సరఫరా చేస్తు న్నారో రైతులకు మాత్రం అర్థం కావడం లేదు. ప్రతిపంటకు సరఫరా అయ్యే సంచులనే తిరిగి తిరిగి ఉపయోగించడంతో అవి ల్లులు పడి, రైతులకు నష్టాన్ని చెవి చూపిస్తున్నాయి. దీనిపై సివిల్ సప్లై అధికారులు స్పందించి నాణ్యమైన సంచులు సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

యువతి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

యువతి అదృశ్యంపై గొల్లప్రోలు పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని చేబ్రోలు ఒక ప్రైవేటు కాలేజీలో కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం చెందిన త్రిపుర సాయి తులసి బుధవారం పరీక్ష రాసేందుకు ఇంటి నుంచి కాలేజీకి వచ్చింది. పరీక్ష అనంతరం ఇంటికి రాలేదు. దీంతో యువతి తల్లి మహాలక్ష్మి ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

అత్యాచార యత్నం కేసులో ఏడేళ్ల జైలు

ప్రజాశక్తి -కరప

వేళంగి గ్రామంలో 2024లో వద్ధురాలిపై అత్యాచారం చేసేందుకు ప్రయత్నించిన కేసులో నేరం రుజువు కావడంతో జడ్జి దోషికి ఏడేళ్ల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ టి.సునీత తెలిపారు. 80 ఏళ్ల వద్ధురాలిపై నొక్కు వెంకటరమణ అత్యాచార యత్నం చేశారు. దీనిపై అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. అతడిపై నేరం రుజువు కావడంతో రాజమహేంద్రవరం కోర్టులో జడ్జి వై.బెన్నయ్య నాయుడు ఏడేళ్ల జైలు శిక్ష, రూ.5000 జరిమానా విధించారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు

పెద్దాపురం పట్టణ పరిధిలో సబ్ స్టేషన్లలో మరమ్మతులు, కొత్త లైన్ పనుల కారనంగా ఈ నెల 29వ తేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పెద్దాపురం పట్టణ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఎలక్ట్రికల్ ఇఇ ఎపిఎన్‌డిఎస్ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దివిలి సెక్షన్‌లో 33/11 కె.వి, ఆర్.బి పట్నం సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు దీనిని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తాళ్లరేవు మండలంలోని పలు ప్రాంతాల్లో మెయింటనెన్స్ వర్క్ నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు కాకినాడ విద్యుత్ శాఖ ఇఇ ఎన్.ఉదయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు 33/11 కెవి చొల్లంగి విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో జి.వేమవరం, చొల్లంగి, చొల్లంగి పేట, పటవల, కొత్తూరు, రామన్నపాలెం, మట్లపాలెంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ దుర్మార్గం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరిస్తే పేద విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. మండలంలో ఉత్తరకంచి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కోటి సంతకాల కార్యక్రమాన్ని పూర్తి చేసి కోటి సంతకాల పత్రాలను ముద్రగడ గిరిబాబుకు అందజేశారు. గిరిబాబు మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గ్రామాల్లో ప్రజలు మహిళలు విద్యార్థులు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేయడం అభినందనీయం అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని గిరిబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోళ్ల కాంతి సుధాకర్, మండల కన్వీనర్ రామిశెట్టి నాని, గొల్లపల్లి దొరబాబు, బొడ్డు చిన్నా పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ధర్నా

ప్రజాశక్తి కాకినాడ రూరల్

లేబర్ కోడ్స్ అమలును వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో వలసపాకల సెంటర్లో గురువారం ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల జిఒ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి, రూరల్ మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా మాట్లాడారు. ఏటా పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం, కార్మికుల సమస్యల ప్రస్తావన చేసే లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహణ 2015 నుంచి మానేసి తన స్వభావాన్ని చూపించుకుందన్నారు. లేబర్ కోడ్లు కార్మికుల హక్కుల పాలిట ఉరితాళ్లుగా మారతాయని, నయా బానిసలుగా మారకముందే కార్మికులందరూ ఐక్యంగా బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రూరల్ నాయకులు ఎవి.కృష్ణాజీ, వాసంశెట్టి చంద్రరావు, పరిశ్రమ కార్మికులు బలరాం, సంగీతరావు, రాంబాబు, శ్రీను, నూకరాజు, దుర్గాప్రసాద్, విశ్వనాథ్, రామకృష్ణ, సాయి, సురేష్, కృష్ణ, శ్రీను, పి.నూకరాజు, శ్రీహరి, వెంకటేష్, ప్రసన్నకుమార్, గోవింద్, సురేంద్ర పాల్గొన్నారు.



బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ఆర్ఒ ప్లాంట్

డిపోలో ఆర్ఒ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్ఒ ప్లాంట్‌ను గురువారం ప్రారంభించారు. మోతీ జ్యువెలర్స్ అధినేత మోతిలాల్ జైన్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి కుసుమ జైన్, కుమారులు సౌజన్యంతో రామచంద్రపురం డిపోలో దీనిని నిర్మించి ప్రారంభించారు. జిల్లా డిపిటిఒ రాఘవ కుమార్ చేతుల మీదుగా దీనిని ప్రారంభించారు. డిపో మేనేజర్ పేపకాయల భాస్కర్‌రావు, ఆర్‌టిసి సిబ్బంది దాతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో పలువురు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి గదులను ప్రారంభించిన జిల్లా జడ్జి

ప్రజాశక్తి - రామచంద్రపురం



ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి జి.ఆనంది

రామచంద్రపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులకు ఏర్పాటుచేసిన విశ్రాంతి గదలను అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి జి.ఆనంది గురువారం ప్రారంభించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవిల్లి గోపాలరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీనియర్ న్యాయవాదులకు విశ్రాంతి గదులు అవసరం ఎంతైనా ఉందని, వీటిని నిర్మిం చడం మంచి పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె..వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వి.నాగేశ్వరరావు నాయక్, ఎపిపి కప్పుల సునీల్, ఎజిపి లకాని పద్మ కమలకుమారి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు వరాహ నరసింహమూర్తి, ట్రెజరర్ చింతపల్లి శ్రీనివాసు, స్పోర్ట్స్ సెక్రటరీ సాధే నారాయణరావు, న్యాయవాదులు డిపి శాస్త్రి, కె.రామచంద్రరావు, ఎస్.శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, కెవివి.సత్యనారాయణ, తటవర్తి చలపతి కుమార్, కోటిపల్లి లోవరాజు, వి.నరేంద్ర కుమార్, సూరంపూడి గంగాధరం, ఇనకోటి చంద్రరావు, బరగాటి తారకేశ్వరరావు, వివిఎస్.కామేశ్వరరావు, ఎన్.దుర్గాదేవి, తదితరులు పాల్గొన్నారు.



ఓరియంటేషన్ ప్రోగ్రాంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వాసంశెట్టి సత్యం

'ఓరియంటేషన్'లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురంలోని నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిర్వహించే మాస్టర్ ఓరియంటేషన్ కాంపిటేషన్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ ఎ.సుభాష్ చంద్రబోస్ తెలిపారు. బోస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మాస్టర్ ఓరియంటేషన్ కాంపిటేషన్‌లో భాగంగా వక్తృత్వ పోటీలో విద్యార్థుల వాక్చాతుర్యం, ప్రజెంటేషన్ నైపుణ్యాలను ఉత్తమంగా ప్రదర్శించారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం డిఎస్‌పి బి. రఘువీర్, డాక్టర్. జి.గిరి బాల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల కమ్యూనికేషన్, స్పీకింగ్ నైపుణ్యాలకు ఎంతగానో ఈ కార్యక్రమాలు తోడ్పడతాయని తెలియజేశారు. విద్యార్థులు తమ వక్తృత్వ నైపుణ్యాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అమలాపురం జోన్ నారాయణ గ్రూప్ స్కూల్స్ ఎజిఎం ఎన్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా నేటి సమాజంలో విద్యార్థుల్లో ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్స్ డెవలప్మెంట్‌కు ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ గ్రూప్ ప్రిన్సిపల్స్, రీజనల్ ఇన్‌ఛార్జెస్, సాఫ్ట్ స్కిల్ హెచ్ఒడి వేదావతి, జోనల్ కోఆర్డినేటర్స్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలువురి అభినందన

ప్రజాశక్తి - రావులపాలెం

వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన రావులపాడు హైస్కూల్ పాఠశాల విద్యార్థులను గురువారం పలువురు అభినందిచారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమలాపురం కలెక్టరేట్‌లో ఈ నెల 23 నిర్వహించిన క్విజ్ పోటీలో జిల్లా స్థాయిలో ఎస్. షర్మిల ద్వితీయ బహుమతి సాధించింది. రావులపాడు హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని షర్మిలకు జెసి నిషాంతి, డిఇఒ సలీమ్ బాషా చేతులు మీదుగా సర్టిఫికెట్, మెమెంటోతో సత్కరించారు. అలాగే ఉపన్యాసంలో ప్రథమ స్థానం సాధించిన ఎం.పూజితకు సర్టిఫికెట్‌ను డిఇఒ అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావులపాడు హైస్కూల్ పాఠశాల జిహెచ్ఎం.మధుసూదనరావు , గైడ్ టీచర్ కెవి.శేఖర్ పాల్గొన్నారు. విజేతలకు ఎంఇఒలు నాగకుమార్, శ్రీనివాస్ రాజు, జెడ్‌పిటిసి సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యుడు ఆశ కిషోర్, సర్పంచ్ సత్యదేవి బాబ్జి, గ్రామ పెద్దలు పెచ్చెటి చిన్నారావు, నెక్కంటి వెంకన్న, ఛైర్మన్ జి.త్రిమూర్తులు, గెడ్డం శ్రీనివాస్, నాగార్జున, ఉపాధ్యాయులు అభినందించారు.

భీమేశ్వర స్వామికి రూ.43.95 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం



పర్యవేక్షిస్తున్న ఇఒ వెంకట దుర్గాభవాని

ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో హుండీలను గురువారం లెక్కించారు. అక్టోబర్ 15 నుంచి నవంబర్ 27 వరకు మొత్తం 43 రోజులకు ఆలయ హుండీల ద్వారా ఆదాయం రూ.43,95,359 లభించి ందని ఇఒ అల్లు వెంకట దుర్గాభవాని తెలిపారు. దీంతో పాటుగా అన్నదానం హుండీ ద్వారా మరో రూ.52,682 వచ్చినదని ఆమె తెలిపారు. లెక్కింపు కార్యక్రమం జిల్లా అసిస్టెంట్ కె.సత్యనారాయణ పర్యవేక్షించారు. ఓదూరు గ్రూప్ టెంపుల్స్ ఇఒ విత్తనాల శ్రీనివాస్ గంగవరం గ్రూప్ టెంపుల్స్ ఇఒ బాలకృష్ణ , ముప్పనపల్లి గణేష్, ఆళ్ల బుజ్జి, దవులూరి రామకృష్ణ,అల్లం రామకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.54వేల విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

పి గన్నవరం మండలం, మానేపల్లికి చెందిన మద్దుల సుబ్బారావు, స్వర్ణలత దంపతులు, వారి కుటుంబ సభ్యులు అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం దాతలు గురువారం అన్న ప్రసాద ట్రస్ట్‌కు రూ.54,099 విరాళంగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం, శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వరరావు

మూడు డెంగీ కేసుల నమోదు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలో యనమదల , కందులపాలెం గ్రామాల్లో మూడు డెంగీ కేసులు నమోదు కాగా జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు గురువారం బాధితు కుటుంబాలను పరామర్శించారు. కందులపాలెంలో రెండు డెంగీ కేసులు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, యనమదల గ్రామానికి చెందిన కేసు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితిని బాగానే ఉందని జిల్లా మలేరియా అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాలలో దోమల అభివద్ధికి దారితీసే నీటి నిల్వల లేకుండా చూసుకోవాలన్నారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రజలు ఫ్రైడే డ్రైడే ఖచ్చితంగా పాటించాలన్నారు. తద్వారా దోమల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించవచ్చునని, దోమకాటుతో వచ్చే మలేరియా, ఫైలేరియా, డెంగీ వ్యాధి, చికెన్ గున్యా, మెదడువాపు వంటి వ్యాధులు నివారించవచ్చునని తెలిపారు. అవుట్‌డోర్, ఇండోర్ స్ప్రేయింగ్‌లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్ల ను సందర్శించి ల్యాబ్ నందు రక్త పరీక్ష వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ వి.స్వాతి భవాని, వి.లక్ష్మీ ప్రసన్న, సబ్ యూనిట్ ఆఫీసర్ బిషప్, డివిజనల్ సూపర్‌వైజర్ జి. కమల్ శేషు, డి.వైకుంఠరావు ఎంపిహెఇఒ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

30న పెద్దాపురం మండల సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 30వ తేదీ ఉదయం 10:30 గంటలకు పెద్దాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని ఎంపిడిఒ కెవి.సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షుడు పెంకే సత్యవతి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని 23 గ్రామాల సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనుల గురించి చర్చ సాగుతోందన్నారు.

కల్యాణ మండపానికి భూమి పూజ

ప్రజాశక్తి - ఆలమూరు



భూమి పూజ చేస్తున్న నేత శ్రీనివాస్

సంధిపూడిలో గ్రామ స్తుల సహకారంతో నిర్మించనున్న కల్యాణ మండపానికి కొత్తపేట నియోజ కవర్గ జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ గురువారం భూమి పూజ చేశారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆయన ఆకాక్షించారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సురపరెడ్డి సత్య, సొసైటీ అధ్యక్షులు నల్ల వెంకన్న, సర్పంచ్ లు తోట భవానీ వెంకటేశ్వర్లు, సంగిత సుభాష్, ఎంపిటిసి సభ్యుడు తోలేటి సంతోషి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

577 రవాణా కేసుల నమోదు

ప్రజాశక్తి-రౌతులపూడి

2025 ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు వాహనాలపై 577 కేసులు నమోదు చేసి రూ.68 లక్షలు జరిమానా విధించినట్లు కత్తిపూడి ఎంవిఐ శ్రీనివాస్ గురువారం తెలిపారు. రౌతులపూడి నుంచి రవాణా చేసే నల్లరాయి, చింతలూరు నుంచి రవాణా చేసే ఎర్రమట్టి లారీలపై అధిక లోడు, భద్రతా ప్రమాణాలు పాటించని లారీలపై ఇప్పటి వరకూ 116 కేసులు నమోదు చేసి రూ.16 లక్షలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ తనిఖీలు ఇక నిరంతరం కొన సాగుతాయన్నారు.

పట్టణంలో స్పెషల్ శానిటేషన్ పనులు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

నగర పంచాయతీ పరిధిలో గురువారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా దోమలు ప్రబలకుండా పాపయ్య చావిడి ఎస్‌సి పేట ప్రాంతాల్లో డ్రైయినేజీల్లో దోమల మందు స్ప్రే చేశారు. ఈ శానిటేషన్ పనులను కమిషనర్ పి.శ్రీనివాసులు, శాని టేషన్ అధికారి రఘు ప్రసాద్, సెక్రటరీలు పర్య వేక్షించా రు.



వర్ధంతి సభలో పాల్గొన్న సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు తదితరులు

రామారావు మృతి తీరని లోటు

ప్రజాశక్తి - రాజోలు

సిపిఎం సీనియర్ నాయకులు, పార్టీ సభ్యులు కందిగట్ల రామారావు మరణం పార్టీకి తీరని లోటని జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు. రామారావు ఆశయ సాధన ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గురువారం రామారావు ప్రథమ వర్ధంతి సభ సోంపల్లిలో పార్టీ శాఖ కార్యదర్శి కారుపల్లి గోపాలన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజోలు మండలంలో పార్టీని విస్తరించడంలో రామారావు పాత్ర మరువలేనిదన్నారు. అనేక కష్టాలు వచ్చినప్పటికీ కడదాకా ఎర్ర జెండాని నమ్ముకొని ఉన్నారని అన్నారు. రామారావు స్వగ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినప్పటికీ వారికి అండగా ఉంటూ పార్టీ కోసం ప్రజల కోసం పని చేశారన్నారు. రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలో అనేక విషయాల్లో, వివిధ సందర్భాల్లో సేవలు చేసి, పార్టీలో అంకిత భావంతో పనిచేసిన కార్యకర్త రామారావు అని అన్నారు. తొలుత రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుర్గా ప్రసాద్, బుంగ సత్యనారాయణ, చావ్వాకుల సూర్యప్రకాశరావు, కందిగట్ల గిరిజ,తాడి శ్రీరామ్మూర్తి,పర్వతాలు,కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ముమ్మిడివరంల ట్రై సైకిల్స్ అందజేస్తున్న ఎంపి, ఎంఎల్ఎ

వికలాంగుల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వికలాంగుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అమలాపురం ఎంపి గంటి హరీష్ మాదుర్, ప్రభుత్వ విప్, స్థానిక ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో గురువారం ఎంపిడిఒ దీక్షితులు అధ్యక్షతన వికలాంగులకు ట్రై సైకిల్స్, ఎలక్ట్రిక్ సైకిల్స్, వీల్ ఛైర్స్ పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపి హరీష్, ఎంఎల్ఎ సుబ్బరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని 484 మంది వికలాంగులకు 832 ఉపకారణాలను నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎఎంసి ఛైర్‌పర్సన్ ఓగూరి భాగ్యశ్రీ, జెడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకర రావు, అల్మికో సంస్థ సిఆర్ఒ శ్రీరామ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎవై.శ్రీనివాస్, నాలుగు మండలాల ఎంపిడిఒలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

1న పరంజ్యోతి వర్ధంతి సభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

విప్లవ నాయకుడు గుర్రాల పరంజ్యోతి 20వ వర్ధంతి సభను వెంకటాయపాలెం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు గురవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, ఏ.ఐ.కె.ఎస్ జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు వారు తెలియజేశారు. సభలో నియోజకవర్గ ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని వారు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.